

సంక్షేమ శాఖ స్టాల్ వద్ద చిన్నారులతో బీర్ల అయిలయ్య, కలెక్టర్



జాతీయ జెండా ఆవిష్కరించి ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

జిల్లా సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎంతోమంది కవులు, కళాకారులకు జన్మనిచ్చిన గడ్డ జనగామ
- ఇచ్చిన మాట ప్రకారం హామీల అమలు
- ఉచిత బస్సు సౌకర్యం ద్వారా 20వేల మందికి లబ్ధి
- ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు ద్వారా 2వేల మందికి వైద్యసాయం
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలతోనే మానవాభివృద్ధి
- 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

జనగామ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లా సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాకేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి జిల్లా అభివృద్ధిపై ప్రసంగించారు. అంతకు ముందు పోలీసులతో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా పోరాటాలకు నిలయమైనదని అన్నారు. ఎంతో మంది కవులు, కళాకారులు, పోరాటయోధులకు జన్మనిచ్చిన ప్రాంతమని కొనియాడారు. బమ్మెర పోతన, పాల్కురికి సోమనాథుడి లాంటి కవి పండితులతో పాటు చుక్కా సత్తయ్య, గడ్డం సమ్మయ్య లాంటి కళాకారులు, దొడ్డి కొమురయ్య, చాకలి అయిలమ్మ, షేక్ బందగీ లాంటి పోరాట వీరులను కన్న భూమి అని గుర్తు చేశారు. అంతటి మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జనగామ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని అన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే హామీల అమలు కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని బీర్ల అయిలయ్య అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. జనగామ జిల్లాలో ఇప్పటి వరకు 20,173 మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేసేందుకు గాను రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పరిమితి పెంచామన్నారు. దీని కింద జిల్లా వ్యాప్తంగా 2,908 మంది పేదలకు ఆపరేషన్లు జరిగాయన్నారు. పేదలకు సొంత ఇంటి కలను నిజం చేసేందుకు నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రూ.500లకే వంటగ్యాస్ పథకం కింద జిల్లాలో 78వేల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. గృహజ్యోతి పథకం కింద జిల్లాలో 87వేల కుటుంబాలకు గాను రూ.4లక్షల 69వేల జీరో బిల్లులు జారీ చేశామన్నారు. సమాజ అభివృద్ధికి మూలం విద్య అని ప్రభుత్వం భావిస్తోందన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలో 536 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి 278 పాఠశాలల్లో రూ.9.38 కోట్లతో తాగునీరు, టాయిలెట్స్, విద్యుద్దీకరణ తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను అనుసరించి పారిశుధ్య నిర్వహణకు నిధులు ఇచ్చేందుకు గాను ప్రభుత్వం ఇటీవలే జీవో 21ను జారీ చేసిందని గుర్తు చేశారు.

పారిశుధ్య నిర్వహణకు 'స్వచ్ఛదనం-పచ్చదనం'

పల్లెలు, పట్టణాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు గాను ప్రభుత్వం 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఐదు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. ఆగస్టు 5 నుంచి 10 వరకు జరిగిన స్పెషల్ డ్రైవ్‌లో జిల్లాలోని 281 గ్రామాల ప్రజలకు పారిశుధ్యం, పచ్చదనంపై అవగాహన కల్పించామన్నారు. జిల్లాలో వ్యాధులను నియంత్రణలో ఉంచేందుకు ఫీవర్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 315 బృందాలు 1.82లక్షల ఇళ్లలో ఫీవర్ సర్వే చేసి 2,342 మందికి జ్వరం ఉన్నట్లుగా గుర్తించి మెరుగైన చికిత్స అందించామన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 26లక్షల మొక్కలను నాటాలని లక్ష్యం విధించుకోగా ఇప్పటి వరకు 24లక్షల మొక్కలను నాటామన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలకు వివిధ రకాల జీవనోపాధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. దీని కింద మహిళలకు మీసేవా కేంద్రాలు, క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో రూ.125కోట్లతో చేపట్టిన 34 చెక్‌డ్యామ్‌ల పనులు పురోగతిలో ఉన్నాయని, ఇవి పూర్తయితే 10,500 ఎకరాల విస్తీర్ణం సాగులోకి వస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తూ బంగారు తెలంగాణ లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తోందన్నారు. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సామాజిక, ఆర్థిక అభివృద్ధితో పాటు విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి వంటి అంశాల్లో అవకాశాలు కల్పించినప్పుడే సమగ్ర మానవాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వేడుకల్లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డీసీపీ రాజమహేంద్ర నాయక్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, డీఎస్ వెంకన్న, జనగామ మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మహిళా సంఘాలకు మంజూరైన రూ.2 కోట్ల రుణాల చెక్కును అందిస్తున్న బీర్ల అయిలయ్య



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న బీర్ల అయిలయ్య

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జనగామ కల్చరల్, ఆగస్టు 15: జిల్లాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. డీడబ్ల్యూవో ఆధ్వర్యంలో విద్యార్థులు దేశ్ కీ రంగీలా అంటూ, కేజీబీవీ చౌడారం విద్యార్థులు భారత్ కీ బేటీ అంటూ దేశభక్తిని చాటుతూ నృత్యాలు ఆసక్తి కలిగించాయి. నెల్లుట్ల ఎస్‌పీఆర్ హైస్కూల్ విద్యార్థులు తెన్ మిట్టీ మే మిల్ అంటూ దేశభక్తిని చాటగా జడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు జయ జయహే తెలంగాణ అంటూ రాష్ట్ర గీతాన్ని ఆలపిస్తూ నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. కాకతీయ డ్యాన్స్ స్కూల్, సెయింట్ మేరీస్ హైదరాబాద్ రోడ్, డీడబ్ల్యూవో- మీదికొండ, జనగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల, డీడబ్ల్యూవో ప్రజాదరణ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులు దేశభక్తిని, అమరవీరుల త్యాగనిరతిని చాటుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా నృత్య రూపకాలను ప్రదర్శించారు. అనంతరం డీవైఎస్‌వో ఆధ్వర్యంలో విద్యార్థుల మార్షల్ ఆర్ట్స్ అలరించాయి.







సాంస్కృతిక ప్రదర్శన ఇస్తున్న విద్యార్థినులు



కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మారపాక రవి



కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మాజీ జడ్పీటీసీ మారపాక రవి

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 15: కాంగ్రెస్ పార్టీ నాయకుడు, స్టేషన్‌ఘన్‌పూర్ తాజా మాజీ జడ్పీటీసీ మారపాక రవి తన అనుచరులు 100 మందితో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాడు. మాజీ ఎమ్మెల్యే రాజయ్య ప్రధాన అనుచరుడిగా ఉన్న మారపాక రవి 2019లో బీఆర్ఎస్ జడ్పీటీసీగా గెలుపొందాడు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ టికెట్ రాజయ్యకు రాకపోవడంతో 2023 నవంబరు 14న డివిజన్ కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయ భేరి సభలో పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో వందలాది మంది అనుచరులతో కాంగ్రెస్‌లో చేరాడు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో తనదైన ముద్ర వేసుకున్నాడు. తదనంతరం కాంగ్రెస్‌లో జరిగిన పరిణామాలతో తిరిగి గురువారం బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్ సమక్షంలో చేరారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి

జనగామ రూరల్, ఆగస్టు 15: బీజేపీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. జనగామ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా డి.మహేందర్, బేజాడి బీరప్ప, సొమ్మిడి వెంకట్‌రెడ్డి, దేవరాయల ఎల్లయ్య, ఎం.ఉపేందర్, ప్రధాన కార్యదర్శులుగా శివరాజ్‌యాదవ్, సౌడ రమేష్, మార్క ఉపేందర్, కార్యదర్శులుగా సోమయ్య, గట్టు క్రిష్ణ, ఎస్.భాస్కర్‌రెడ్డి, మంద వెంకన్న, డి.రాజు, మాలతిరెడ్డి, కోశాధికారిగా మహంకాళి హరిచంద్రగుప్త, కిసాన్ మోర్చా టి.శ్రీనివాస్, ఎస్సీ మోర్చా ఆర్.ప్రదీప్, మహిళా మోర్చా కత్తుల లక్ష్మి, జనగామ పట్టణ అధ్యక్షుడిగా అనిల్‌గౌడ్, ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని సూచించారు.

బెల్ట్‌షాపులను నిషేధించాలి

- లింగంపల్లిలో గ్రామస్థుల భారీ ర్యాలీ
- హాజరైన ఎక్సైజ్ అధికారులు



గ్రామస్థుల నుద్దేశించి మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ ప్రభావతి

బచ్చన్నపేట, ఆగస్టు 15: తమ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు నిర్వహించడం మూలంగా అనేక మంది మద్యానికి బానిసగా మారి అనారోగ్యం బారిన పడుతున్నందున వాటిని నిషేధించాలని కోరుతూ మండలంలోని లింగంపల్లి గ్రామస్థులు గురువారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. గతంలోనే ఎక్సైజ్, పోలీసు అధికారులకు వినతిపత్రాలు అందించారు. ఈ మేరకు జనగామ ఎక్సైజ్ సీఐ ప్రభావతి, ఎస్ఐ రాధిక గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడారు. ప్రజల నిర్ణయం మేరకు గ్రామంలో ఎవరూ బెల్ట్‌షాపులు నిర్వహించరాదని, అక్రమంగా అమ్మితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజాభీష్టం మేరకు తమ శాఖ నడుచుకుంటుందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం నుంచి గ్రామంలో మద్య నిషేధం అమలు జరుగుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు. అలాగే వనమహోత్సవం సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధ, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు అమరాజు భాగ్యలక్ష్మి, కుందెన మల్లేశం, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

విజిలెన్స్‌లు.. విచారణలు..

- కేయూలో అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి
- మాజీ వీసీలపై విజిలెన్స్ విచారణకు ఆదేశం
- ఉద్యోగుల రెగ్యులరైజ్‌పై మాజీ వీసీ వెంకటరత్నంకు నోటీసులు
- ఇప్పటికే మాజీ వీసీ రమేష్‌పై వెల్లువెత్తిన ఆరోపణలు
- తాజాగా రిజిస్ట్రార్ మల్లారెడ్డి అర్హతలపైనా విచారణ
- వరుస సంఘటనలతో మసకబారుతున్న వర్సిటీ ప్రతిష్ఠ

7లో



ఆంధ్రజ్యోతి

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి దినపత్రిక
వరంగల్ జిల్లా డెస్క్‌లో పనిచేయడానికి
అనుభవం కలిగిన జర్నలిస్టులు కావాలి

- డిగ్రీ పాసై ఉండాలి. వయస్సు 50 సంవత్సరాల లోపు ఉండాలి.
- తెలుగు భాషపై, వర్తమాన వ్యవహారాలపై మంచి పట్టు ఉండాలి.
- ఇంగ్లీషు అర్థం చేసుకోగలిగి ఉండాలి.
- ఏదైనా ప్రముఖ పత్రిక జిల్లా డెస్క్‌లో కనీసం ఏడేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి.
- క్వార్క్ ఎక్స్‌ప్రెస్‌లో పేజీ లేఅవుట్ చేయగలిగి ఉండడం అదనపు అర్హత.
- అనుభవం, అర్హతల ప్రాతిపదికన వేతనం ఉంటుంది.

మీ ఫొటో, పూర్తి బయోడేటా, గతానుభవం తాలూకు వివరాలతో హాజరు కండి

వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ	సమయం
16.08.2024	మధ్యాహ్నం 3.00 గంటలకు

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్
9912381592, 9985411341

చిరునామా:
ఆంధ్రజ్యోతి బిల్డింగ్
సర్వే నెం. 1054, మడికొండ.

రుచి లేని ఆహారం ఎలా తినాలి?

● కాకతీయ యూనివర్సిటీ మెస్ వద్ద విద్యార్థుల ఆందోళన ● రిజిస్ట్రార్ మల్లారెడ్డితో వాగ్వాదం

కేయూక్యాంపస్, ఆగస్టు 15: కాకతీయ యూనివర్సిటీ మెస్‌లో రుచి లేని ఆహారాన్ని పెడుతున్నారని ఆరోపిస్తూ గురువారం కామన్ మెస్ ఎదుట విద్యార్థులు ఆందోళనకు దిగారు. వర్సిటీ ఉన్నతాధికారులకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రటరీ మంద శ్రీకాంత్ నేతృత్వంలో బైఠాయించి నిరసన చేశారు. వంట పాత్రలు, ఖాళీ ప్లేట్లు, మెస్ డబ్బాలతో కామన్ మెస్ నుంచి వర్సిటీ మొదటి గేటు వరకు ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. 10 రోజుల కిందటే వర్సిటీ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని విన్నవించినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. ఉడకని అన్నం విద్యార్థులు తినలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.



రిజిస్ట్రార్ మల్లారెడ్డితో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ సెక్రటరీ మంద శ్రీకాంత్, తదితర విద్యార్థులు



కేయూ మెస్ వద్ద భోజనం డబ్బాలతో నిరసన చేస్తున్న విద్యార్థులు

విషయం తెలుసుకున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి, హాస్టల్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్‌లు విద్యార్థులను సముదాయించారు. మెస్‌లో నాణ్యత పెంపొందించేలా విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వర్సిటీ అధ్యక్షుడు పురుషోత్తం, సాయికుమార్, ఉపాధ్యక్షుడు బిరెడ్డి జస్వంత్, సహాయకార్యదర్శి పరిమిళ, కుమ్మరి శ్రీనాథ్, వివేక్, రత్నం, అఖిల్, హాతిరాం, రత్నాకర్, హరిస్పాటిల్, భరద్వాజ్, ప్రవీణ్, నాగు, కల్యాణ్, పృథ్వీరాజ్, వేణు, రాకేశ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ లారీ డ్రైవర్ మృతి

ఎల్కతుర్తి, ఆగస్టు 15: ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన మంతుర్తి అనిల్ (30)అనే లారీ డ్రైవర్ మద్యం మత్తులో పురుగుల మందు తాగగా గురువారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. మృతుడు రెండు సంవత్సరాలుగా మద్యానికి బానిసై ఇంటి వద్దనే ఉంటున్నాడు. కాగా, ఈ నెల 10వ తేదిన అతిగా మద్యం సేవించి మద్యం మత్తులో గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. ఇంటికి వచ్చిన అనిల్ అపస్మారక స్థితిలోకి వెళ్లగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ అనిల్ మృతి చెందాడు. మృతుడి తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య శైలజ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

MASS MAHA BLOCKBUSTER నేడే చూడండి




సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | MYTHRI THEATRES జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

శాంతి 70ఎంఎం - నారాయణగూడ | ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీలక్ష్మి క.మం - అల్వాల్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ | తాక్షూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ | వైజయంతి 70 ఎ/సి - నాచారం | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఎస్2 సోమ - మల్లాపూర్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | స్కైమాల్ - సనత్‌నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినిమాస్ - బాలానగర్ | టివోలి - సికింద్రాబాద్
ఆర్.కె. - బంజారాహిల్స్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | సినీటౌన్ - మియాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
గలేరియా - పంజాగుట్ట | సుధా - శాలిబండ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్
ఐకాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | మూవీమ్యాక్స్ - మౌలాలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | మూవీటైమ్ - అమీర్‌పేట | జె.పి.సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | ఎం.పి మాల్ - కాచిగూడ | ఏషియన్ రాధిక - కాప్రా | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | జిఎస్ఎమ్ - మదీనగూడ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి | నెక్లెస్ సత్వ - కవాడిగూడ | ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి | MYTHRI MOVIE DISTRIBUTORS LLP

DOUBLE BLOCK BUSTER నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.20,11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ASIAN LAKSHMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30 | AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.50,10.15,1.05,1.25,3.55,7.15,10.05

PRASADS ప్రసాద్ - ఎన్‌టిఆర్ గార్డెన్స్ 8.00,8.00,11.00,2.00 5.00,8.00,11.00PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.15,1.15,7.15,11.05
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.00,12.55,3.50,7.45,10.40
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 9.20,12.45,4.10,7.35,11.00
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 9.00,12.25,1.25,3.50,7.15,10.40
PVR గలేరియా - పంజాగుట్ట 9.20,12.45,4.10,7.35,11.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.10,12.45,4.00,7.35,10.50
PVR పివిఆర్ - ముసారంబాగ్ 9.15,12.40,4.05,7.30,10.55
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 9.35,1.00,7.25,10.50
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 9.05,12.45,3.55,7.35,11.00
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 9.05,12.45,4.00,7.35,10.50
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 9.20,12.40,4.00,7.20,10.40
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 9.40,1.00,4.20,7.40,10.50
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 9.10,12.30,3.50,7.10,10.30
INOX సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ 9.30,12.50,4.10,7.30,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 9.20,12.40,4.00,7.20,10.40
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 9.50,1.10,7.30,10.50
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 9.30,12.50,7.10,10.30
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.50,1.10,7.30,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.30,1.30,7.20,11.10
లక్ష్మీనరసింహ - మియాపూర్ 9.30,1.30,7.20,11.10
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.00,1.15,4.30,7.30,10.55
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,1.00,4.15,10.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 7.00,8.00,11.00,2.00, 5.00,8.00,10.55PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.55,11.15PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 10.10,1.20,7.55,11.15PM
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 10.05,1.15,4.30,8.00,11.20
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.05,1.15,4.30,8.00,11.20
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ 10.10,1.20,8.00,11.20PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.20,1.25,4.30,7.35,10.45
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 10.00,1.40,4.15,7.30
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 9.40,1.00,4.25,7.20,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,4.30,7.30,10.40
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.05,1.10,4.25,7.15,10.25
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.10,1.15,4.20,7.25,10.30
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.30,4.35,7.40,10.45
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.10,1.15,4.20,7.25,10.30
JP జెపి ఎ/సి - చందానగర్ 10.10,1.15,4.20,7.25,10.30
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.25,1.30,4.35,7.40,10.45
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.15PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 8.00,4.30,7.30PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 9.00,10.15,12.15,3.30, 4.45,6.45,10.00,11.00

MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్ | శ్రీరమణ ఎ/సి - అంబర్‌పేట్ | ఆరాధన 70 ఎ/సి - తార్నాక | సాయిరంగ ఎ/సి - మియాపూర్
దేవి ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ | సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం | తాక్యూరి స్క్రీన్2 - ఇ.సి.ఐ.ఎల్ | VLS శ్రీదేవి - చిలకలగూడ
తారకరామ ఎ/సి - కాచిగూడ | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | తాక్యూరి స్క్రీన్1 - ఇ.సి.ఐ.ఎల్ | MRR సాయిరామ్ - పోచంపల్లి
పద్మావతి ఎ/సి - కాచిగూడ | రామకృష్ణ 35-అబిడ్స్ | ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ | శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శాంతి ఎ/సి - నారాయణగూడ | అంజలి - సికింద్రాబాద్ | నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ | జగదాంబ ఎ/సి - ఘటకేసర్
సాయిరాజా ఎ/సి - ముషీరాబాద్ | సాయిరామ్ - మల్కాజ్‌గిరి | రంగ 70 ఎ/సి - జీడిమెట్ల | సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ | సాయిపూజా ఎ/సి - సూరారం | వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | SVC ఈశ్వర్ - అత్తాపూర్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ | శ్రీకృష్ణ ఎ/సి - ఆలియాబాద్
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి | SVC సంగీత - ఆర్.సి.పురం | లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్ | వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి | జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ | శెట్టిసినిమాస్ ఎ/సి - చౌదరిగూడ
విజేత 70 ఎ/సి - బోరబండ | అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ | స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ | వెంకటసాయి ఎ/సి - కీసర
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ | శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | రాఘవేంద్ర ఎ/సి - బీబీనగర్
| మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట్ | శివశక్తి 70 ఎ/సి - కాప్రా | ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్

వరంగల్ జిల్లా
పివిఆర్‌యస్2 - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఏషియన్ అశోక్ - హన్మకొండ
శాంభవి ఎ/సి - కాజీపేట్
కృష్ణకళామందిర్ - జనగాం
సూర్యకళామందిర్ - మహబూబాబాద్
జయ 70 ఎ/సి - పరకాల
ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి
అశ్విని కళామందిర్ - తొర్రూర్
తిరుమల ఎ/సి - ములుగు
లక్ష్మి ఎ/సి - మరిపెడ
సూర్యకళామందిర్ - నెక్కొండ
వెంకటేశ్వర - ఏటూర్‌నాగారం
నారాయణ్ ఎ/సి - హసన్‌పర్తి
వివికె ఎ/సి - చేర్యాల
మోహన్ ఎ/సి - కేసముద్రం
తిరుమల ఎ/సి - పాలకుర్తి

ఖమ్మం జిల్లా
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
సి.ఎస్. గెలాక్సీ - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
తార సినిమాస్ - పాల్వంచ
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూర్
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట్
వాసవి ఎ/సి - వైరా
దుర్గకళామందిర్ - బోనకల్
లక్ష్మీశ్రీనివాస - ఎన్కూర్
వెంకటరమణ - తాల్లాడ
బాలాజీ ఎ/సి - దమ్మపేట్
సాయిబాలాజీ - నేలకొండపల్లి
రఘు 70 ఎ/సి - చర్ల

కరీంనగర్ జిల్లా
సాయికృష్ణ ఎ/సి - కరీంనగర్
తిరుమల ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తాశ్రీనివాస్ - కరీంనగర్
శ్రీరమణ ఎ/సి - జగిత్యాల
బాలాజీ ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
విమల్ 70 ఎ/సి - సిరిసిల్ల
మురళి ఎ/సి - జమ్మికుంట
శివరామకృష్ణ ఎ/సి - వేములవాడ
శ్రీనివాస ఎ/సి - పెద్దపల్లి
నటరాజ్ ఎ/సి - హుజూరాబాద్
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
వెంకటేశ్వర ఎ/సి - హుస్నాబాద్
శ్రీరామ ఎ/సి - సుల్తానాబాద్
యస్ఆర్ సినిమాస్ - మంథాని
రాజశ్రీ ఎ/సి - రాయకల్
సారథికళామందిర్ - కమలాపూర్
సన్‌సినిమా ఎ/సి - కమలాపూర్

మహబూబ్‌నగర్ జిల్లా
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
శ్రీరామ - నాగర్‌కర్నూల్
సాయిరామడీలక్స్ - అచ్చంపేట్
మహేశ్వరి - నారాయణఖేడ్
పరమేశ్వరి - కొత్తకోట
దేవి ఎ/సి - జడ్చర్ల
అశోక ఎ/సి - కల్వకుర్తి
వెంకట్రామ - మక్తల్
శ్రీమధుప్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస ఎ/సి - కడ్తాల్

నిజామాబాద్ జిల్లా
లలిత ఎ/సి - నిజామాబాద్
రీతాఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
శాంతి ఎ/సి - కామారెడ్డి
ప్రియా ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
పివిఆర్ జెఆర్ - ఆర్మూర్
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి
వెంకటేశ్వర ఎ/సి - పిట్లం
రామ్‌ప్రతాప్ - నాగిరెడ్డిపేట్
వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ
పరమేశ్వరి - బించుకుంద

నల్గొండ జిల్లా
తిరుమల ఎ/సి - నల్గొండ
నటరాజ్ ఎ/సి - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
తిరుమల - సూర్యాపేట్
సవ్య ఎ/సి - సూర్యాపేట్
భద్రాద్రి ఎ/సి - భువనగిరి
రామకృష్ణ ఎ/సి - చౌటుప్పల్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
విటి రామ్‌రాజ్ - తిరుమలగిరి
సత్యనారాయణ ఎ/సి - చండూర్
వెంకట్రామ ఎ/సి - నేరేడ్‌చర్ల
శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
పద్మావతి ఎ/సి - దామరచర్ల
లక్ష్మి 70 ఎ/సి - మాల్

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట్
శ్రీనివాస - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
ఎన్.సినిమాస్ - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక
వెంకటేశ్వర - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
శ్రీతిరుమల ఎ/సి - తాండూర్
సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
మణికంఠ ఎ/సి - చెవెళ్ల
సాయిబాబా ఎ/సి - శంకర్‌పల్లి
శ్రీకృష్ణ కళామందిర్ - మర్పల్లి

రాయచూర్ జిల్లా
మిరాజ్ ఎ/సి - రాయచూర్
పద్మావతి ఎ/సి - రాయచూర్
శివే ఎ/సి - కొప్పల్
లక్ష్మీవెంకటేశ్వర - దేశాయ్‌క్యాంప్
పద్మావతి ఎ/సి - కర్దగి
కొడాలిసంగమేశ్వరి - సిద్దినూర్
స్టార్ - సిరిపూరమ్ జంక్షన్
వంశీచక్ర ఎ/సి - రాజంపేట్
కృష్ణటాకీస్ - నందిపేట్
లక్ష్మి ఎ/సి - యెల్లారెడ్డి

SUPER HIT నేడే చూడండి




దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 2.45,6.45,9.45 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 6.15,9.15
తాక్లూరి 70 - ఇసిఐఎల్ 6.15,9.15 | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.30pm | స్వప్న 70 - కాటెదాన్ 9.00pm

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 7.05pm | PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి 4.40pm | TIVOLI టివోలి - సికింద్రాబాద్ 7.30pm
PRASADS ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.20pm | PVR అట్రియమ్ - గచ్చిబౌలి 7.55pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 7.45pm
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.40,7.20,10.25 | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.30pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30,10.40
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50pm | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.40pm | ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40,7.30,10.35
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 4.35pm | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 4.30pm | ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 4.35,10.35
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.50,10.50 | సినీటౌన్ - మియాపూర్ 4.20pm | ASIAN ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.45
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 4.50,7.50 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.50pm | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 6.00pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm | MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట 2.15,7.30 | JP జె.పి.సినిమాస్ - చందానగర్ 4.40,7.45,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50pm | MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 5.00,10.55 | ASIAN ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 4.45,7.45
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.45,10.50 | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 4.15,7.30,10.45 | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.20,9.35
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm | Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 8.10pm | సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.20,7.25,10.35
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.35,7.25 | Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.35pm | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 9.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.35,10.40 | Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.45,7.45 | ASIAN షా షహెన్‌షా - చింతల్ 6.30pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 7.55pm | Cinepolis సుధా - శాలిబండ 4.50pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.45pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.10,7.15 | Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.45,8.10 | మూవీమ్యాక్స్ - మౌలాలి 5.15,11.15
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.35,7.40 | | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.50,10.55

జెమిని 70 - వరంగల్ | వినోద 70 ఎ/సి - ఖమ్మం | దేవి 70 - నిజామాబాద్ | AMD సినిమాస్ - మహబూబ్‌నగర్ | జెమిని - మంచిర్యాల | విష్ణురాం ఎ/సి - కోదాడ
PVR ఎస్2 70 - వరంగల్ | SVC ప్రతిమ - కరీంనగర్ | PVR వేణు - నిజామాబాద్ | SVC వెంకటేశ్వర - గద్వాల్ | విట్రోస్ - మిర్యాలగూడ | మీరజ్ - రాయచూర్
ASIAN శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్ | GEETHA FILM DISTRIBUTERS

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | తాక్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | స్వప్న 70ఎంఎం - కాటెదాన్

జెమిని 70 - వరంగల్ | వెంకటేశ్వర - కరీంనగర్ | PVR సినిమాస్ - ఆర్మూర్ | భవాని 70 - కొత్తకోట | విష్ణురాం సినిమాస్ - కోదాడ | రుక్మిణి 70 - సంగారెడ్డి
PVR ఎస్2 - వరంగల్ | శ్రీనివాస - కరీంనగర్ | AMD శ్రీనివాస - మహబూబ్‌నగర్ | సినీమ్యాక్స్ 70 - నల్గొండ | నటరాజ్ - ఆదిలాబాద్ | ASIAN సినీమ్యాక్స్ - జహీరాబాద్
ASIAN శ్రీదేవి - హన్మకొండ | SVC ప్రతిమ - కరీంనగర్ | శ్రీనివాస - వనపర్తి | శ్రీనివాస 70 - మిర్యాలగూడ | SVC జెమిని - మంచిర్యాల | తిరుమల ఎ/సి - గజ్వేల్
ASIAN ముకుంద్ - మహబూబాబాద్ | న్యూఅశోక - గోదావరిఖని | వెంకటేశ్వర - గద్వాల్ | విట్రోస్ 70 - మిర్యాలగూడ | సాయిదత్త 35 - మెదక్ | శాంతమహల్ - ఆందూరు
స్వర్ణ ఎ/సి - జనగాం | PVR వేణు - నిజామాబాద్ | పరమేశ్వర 70 - షాద్‌నగర్ | అలంకార్ - సూర్యపేట | ASIAN శ్రీనివాస - సిద్దిపేట | మీరజ్ - రాయచూర్
ASIAN సాయిరాం - ఖమ్మం | గీతా - నిజామాబాద్ | రామకృష్ణ - నాగర్‌కర్నూలు | తిరుమల - సూర్యపేట | | అమర్ 70 - గంగావతి
పరమేశ్వర - కొత్తగూడెం | ASIAN ప్రియా - కామారెడ్డి | వెంకటరమణ - జడ్చర్ల | రంగ ఎ/సి - కోదాడ | MYTHRI MOVIE DISTRIBUTORS LLP

కొత్తపల్లి పంచాయతీలో ఎగరని జెండా

విస్మరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి


కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం

కొత్తగూడ, ఆగస్టు 13 : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీలో జాతీయ జెండా ఎగరలేదు. కార్యదర్శి విస్మరించడంపై గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పంద్రాగస్టును పురస్కరించుకొని గురువారం అన్ని కార్యాలయాల్లో జాతీయ జెండాను అధికారులు ఎగురవేశారు. అయితే కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మాత్రం ఎగురవేయలేదు. ఈ సమాచారంతో జీపీ కార్యాలయం నుంచే పంచాయతీ కార్యదర్శి స్వాతికి ఫోన్‌చేసి వివరణ కోరగా, తన తల్లి అనారోగ్యంతో ఉండగా ఆస్పత్రికి వచ్చినట్టు పేర్కొన్నారు. జీపీ ఆవరణలో ఉండే పాఠశాల జెండానే గ్రామపంచాయతీ జెండాగా భావించామని, జీపీ ఖర్చులతో స్కూల్ జెండానే ఎగురవేశామని కార్యదర్శి వివరించారు. పాఠశాల ఉపాధ్యాయుడు సువర్ణపాక జగ్గారావును వివరణ కోరగా స్కూల్ ఖర్చులతోనే ఉపాధ్యాయులే ఆవిష్కరించారని పేర్కొన్నారు. కాగా, 12గంటల తర్వాత జెండాను గ్రామ ప్రత్యేకాధికారి, ఎదుళ్లపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గుమ్మడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించినట్టు జీపీ కార్యదర్శి వివరించారు. ఈ విషయమై ఎంపీవో రామకృష్ణను వివరణ కోరగా, స్థానిక కార్యదర్శి సెలవులో ఉన్నారని, అయినా ప్రత్యేకాధికారి జెండావిష్కరణ చేయాలని పేర్కొన్నారు. ఎంపీడీవో రవీంద్రప్రసాద్‌ను వివరణ కోరగా కార్యదర్శికి ఎవరూ సెలవు ఇవ్వలేదన్నారు. ఇదిలా వుండగా, జాతీయ జెండాను అవమానించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కింద పడ్డ జాతీయ జెండా

డోర్నకల్ ఎంపీడీవో కార్యాలయంలో ఘటన


డోర్నకల్‌లో నేలవాలిన జాతీయ జెండా

డోర్నకల్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయా జెండాకు అవమానం జరిగింది. డోర్నకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం జాతీయ జెండాను మండల ప్రత్యేక అధికారి నర్సింహామూర్తి ఎగురవేశారు. జెండాను ఎగురవేసిన తర్వాత తాడును వదిలివేయడంతో జెండా నేలపై పడింది. రెండు సెకన్ల తర్వాత జరిగిన పొరపాటును గ్రహించిన ప్రత్యేక అధికారి నర్సింహామూర్తి, ఎంపీడీవో శ్రీనివాసరావు వెంటనే తాడును లాగి మళ్లీ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజలు, నాయకుల సమక్షంలోనే ఈ ఘటన చోటు చేసుకోవడంతో అందరు అవాక్కయ్యారు. జాతీయ జెండా నేలపై పడిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

బెల్టు షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

వరంగల్ క్రైం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం షాపులను బంద్ నేపథ్యంలో పలు మద్యం వ్యాపారులు బెల్టు షాపులతో ఒప్పందం చేసుకున్నారు. బుధవారం అర్ధరాత్రి తర్వాత జంట నగరాల్లోని పలు మద్యం షాపుల నుంచి రూ.లక్షల విలువచేసే మద్యాన్ని బెల్టు షాపులకు తరలించారు. గురువారం అధిక ధరలకు విక్రయించేందుకు పలువురు బెల్టుషాపుల్లో నిల్వ చేసినట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వడ్డెపల్లిలో పెసరు రాజ్‌కుమార్ నివాసంలో నిల్వ ఉంచిన రూ.77వేల మద్యం, వడ్డెపల్లి ప్రాంతంలోని మరో చోట ఎం.రమాదేవి నివాసంలో రూ.50వేల మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం సుబేదారి పోలీసులకు అప్పగించారు. కాగా, మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాకరాసికుంటకు చెందిన రాజు నివాసంలో రూ.2లక్షల 86వేల మద్యం స్వాధీనం చేసుకున్నారు. రాజును విచారణ నిమిత్తం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ధృవీకరించారు.

విజిలెన్స్‌లు.. విచారణలు..

● కేయూలో అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి ● ఇద్దరు మాజీ వీసీలు, రిజిస్ట్రార్ మల్లారెడ్డి అర్హతలపైనా విచారణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

కాకతీయ యూనివర్సిటీ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అధ్యాపకుల నియామకాలలో అవినీతి, అక్రమాలతోపాటు కోట్లాది రుపాయల యూనివర్సిటీ భూముల అక్రమణలు, నిధులు దుర్వినియోగంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ వీసీలపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అలాగే విద్యార్హతలపై ప్రస్తుత రిజిస్ట్రార్‌పై విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయటం కేయూలో కలకలం రేపుతోంది. మరోవైపు కేయూకు పూర్తిస్థాయి పాలక మండలి నియామకంతో పాటు వైస్ చాన్సలర్ నియామకం కోసం సెర్చ్‌కమిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే ఇక్కడివరకు బాగానే ఉన్నప్పటికీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పీహెచ్‌డీ అడ్మిషన్ల వివాదంపై ఎటూ తేల్చకపోవటంతో విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.

మాజీ వీసీలపై విజిలెన్స్

2013-15లో కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్‌గా పనిచేసిన వెంకటరత్నంపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయడం కేయూలో కలకలం రేపుతోంది. 2013లో వీసీగా ఉన్న వెంకటరత్నం అప్పటి ప్రభుత్వం అనుమతి లేకుండా కాకతీయ యూనివర్సిటీలో కనీస కాల పరిమితి కలిగిన ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయటంపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేసింది. దీంతో హైదరాబాద్ విజిలెన్స్ అధికారుల ఆదేశాల మేరకు వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు ఈనెల 12వ తేదీన మాజీ వీసీ వెంకటరత్నంకు నోటీసులు పంపించారు. ఈనెల 16వ తేదీ శుక్రవారం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన డాక్యుమెంట్లతో వరంగల్‌లోని విజిలెన్స్ కార్యాలయానికి రావాలని ఆ నోటీసులో సూచించారు. దీంతో పదేళ్ల కిందట రెగ్యులరైజ్ చేసిన సంఘటనకు సంబంధించి ప్రభుత్వం విజిలెన్స్‌వ విచారణకు ఆదేశాలు జారీ చేయటం కేయూలో కలకలం రేగుతోంది. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వైస్‌చాన్సలర్‌గా పనిచేసిన రమేష్‌పై పలు ఆరోపణలు రావటంతో ప్రభుత్వం విచారణకు ఆదేశాలు జారీ చేసింది. మే 21న కేయూ వైస్ చాన్సలర్‌గా ఉద్యోగ విరమణ చేయనుండగా, ప్రభుత్వం మే 18వ తేదీనే రమేష్‌పై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయటం యూనివర్సిటీలో తీవ్ర కలకలం రేగింది.

రిజిస్ట్రార్‌పై విచారణ

కేయూ ప్రస్తుత రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై ప్రభుత్వం విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ప్రొఫెసర్ మల్లారెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అనుభవం, అర్హతలు లేకుండానే అసోసియేట్ ప్రొఫెసర్‌గా కేయూ నియమించిందని, అప్పటి అధికారులు నిబంధనలను ఉల్లంఘించి పదోన్నతి కల్పించారని హనుమకొండకు చెందిన కేఎన్.రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, ఉన్నతావిద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రార్‌గా మల్లారెడ్డికి ఎలాంటి టీచింగ్ అనుభవం, అర్హతలు లేవని, దీనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. దీనిపై విచారణ చేపట్టాలని ప్రభుత్వం కేయూ ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్‌ను ఆదేశించింది. దీంతో రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై వాకాటి కరుణ విచారణ చేపట్టనున్నారు. ఇలా.. వరుసగా కేయూలో అక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుండటంతో చర్చనీయాంశంగా మారింది.

ఈసీ, వీసీ నియామకాలు, సమస్యలపై దృష్టి

కాకతీయ యూనివర్సిటీని క్షేత్రస్థాయిలో పటిష్ఠం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ప్రధానంగా కాకతీయ యూనివర్సిటీకి పూర్తిస్థాయి పాలక మండలి(ఈసీ)ని ఇటీవలే ప్రభుత్వం నియమించింది. కేయూకి ఈసీ రావటంతో పాటు ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ అధ్యక్షతన ఇటీవల హైదరాబాద్‌లో కేయూలోని సమస్యలపై ఈసీ చర్చించింది. పీహెచ్‌డీ అడ్మిషన్లను కొనసాగించాలని నిర్ణయించారు. అయితే ఈసీతో పాటు శాశ్వత వైస్‌చాన్సలర్‌ను కూడా నియమించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీని కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేసేందుకు ఈసీ నుంచి ఒకరిని సూచించాలని ప్రభుత్వం కోరింది. త్వరలోనే సెర్చ్ కమిటీ వేసి కేయూకి వైస్ చాన్స్‌లర్‌ను కూడా నియమించే అవకాశాలున్నాయనే చర్చ జరుగుతోంది.

విద్యార్థుల సమస్యలు

కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పీహెచ్‌డీ అడ్మిషన్లపై త్వరగా తేల్చాలని విద్యార్థులు కోరుతున్నారు. హస్టళ్లలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన భోజనం అందించాలని కోరుతున్నారు. అలాగే హస్టళ్ల స్లాబ్‌పై నుంచి ఫ్యాన్ ఊడిపడటం, బిచ్చలు విరిగి పడటంతో విద్యార్థినులకు గాయాలయ్యాయి. ఇలాంటి సంఘనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థుల కోరుతున్నారు. వీటిపై కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఆరోపణలు ఇవీ..

- కాకతీయ యూనివర్సిటీకి కేటాయించిన భూముల్లో వందల ఎకరాల భూములు అధికారుల నిర్లక్ష్యంతో కబ్జాకోరుల్లోకి వెళ్లాయి. కేయూకు సంబంధించిన 229 సర్వే నెంబరులో కేయూ ఉద్యోగులతో పాటు మరికొంతమంది సుమారు 12ఎకరాల భూములను అక్రమంగా కబ్జా చేసి ఇళ్లు నిర్మించుకున్నారు. దీనిపై విద్యార్థులు, అధ్యాకులు ఆందోళన చేయటంతో 13మందికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.
- పీహెచ్‌డీ అడ్మిషన్లలో అక్రమాలు జరిగాయని 2023 సెప్టెంబరు నెలలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఇప్పటి వరకు పీహెచ్‌డీ అడ్మిషన్లలో జరిగిన అక్రమాలపై యూనివర్సిటీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు.
- అర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఫీజుల పేరుతో సుమారు రూ.5కోట్లు స్వాహా చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అలాగే కేయూలో అడ్హంట్ ప్యాకల్టీ (అనుబంధ అధ్యాపకులు)ని నిబంధనలకు విరుద్ధంగా నియమించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- సెలక్షన్ కమిటీ లేకుండా కేయూలో 2023 జనవరి 30న 12మందిని, మార్చిలో నలుగురిని కలిపి మొత్తం 16మందిని పాలక మండలి అనుబంధ అధ్యాపకులుగా నియమించటంపై విమర్శలు ఉన్నాయి.
- కేయూలో సీడ్‌మనీ పేరుతో నకిలీ పరిశోధన ప్రాజెక్టులతో రూ.20లక్షలకు పైగా నిధులు స్వాహ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరుగురు ప్రొఫెసర్లతో కలిసి సీడ్‌మనీ పేరుతో జరిగిన ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్ (అకుట్) బృందం డిమాండ్ చేసిన స్పందన లేదు.
- మెస్ బిల్లుల పేరుతో యూనివర్సిటీలో రూ.2.50కోట్ల స్కామ్ జరిగినట్లుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై ఫిర్యాదులు వచ్చిన గత వీసీ పట్టించుకోలేదనూ ఆరోపణలు ఉన్నాయి.
- కేయూ పరిధిలో మొత్తం 24 ఫార్మసీ కాలేజీలు ఉన్నాయి. అయితే గత విద్యాసంవత్సరం 12 కాలేజీలు డీఫార్మసీ కోర్సును ప్రవేశపెట్టేందుకు అనుమతులు కోరుతూ యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోగా, వీటిలో ఆరు ఫార్మసీకాలేజీలకు మాత్రమే అర్హత ఉండగా, మిగతా ఆరు కాలేజీలకు ఎలాంటి అనుబంధ వైద్యశాలలు లేకపోయినప్పటికీ యూనివర్సిటీ అనుమతులు ఇవ్వటం వివాదస్పదంగా మారింది.
- అసోసియేట్ ప్రొఫెసర్ల, సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.


పెద్దతండాలో ఏర్పాటుచేసిన గిరిజన బతుకమ్మ తల్లి విగ్రహం

గిరిజన బతుకమ్మ విగ్రహం ఏర్పాటు

రాష్ట్రంలోనే తొలిసారి పెద్దతండాలో ప్రారంభం

పర్వతగిరి, ఆగస్టు 15: ఇన్నాళ్లూ బతుకమ్మతల్లి విగ్రహాలనే చూశాం. నెత్తిన బతుకమ్మతో తల్లి నడుస్తుండగా పక్కన తన కూతురిని సైతం బతుకమ్మ చేతబూని తీసుకెళ్లే విగ్రహాలున్నాయి. కానీ, గిరిజన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు గిరిజనులు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని పెద్దతండాకు చెందిన గిరిజనులు ప్రతీఏటా తీజ్ పండుగ ఉత్సవాలను జరుపుకుంటుంటారు. దీనిలో భాగంగా గోదుమ బుట్టలను తీసుకెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. హిందువులు బతుకమ్మలను నిమజ్జనం చేసే చోట బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటుచేసి అక్కడ బతుకమ్మలతో ఆడిపాడి అనంతరం నిమజ్జనం చేస్తారు. అచ్చం అదేవిధంగా బతుకమ్మ ఆడడానికి గాను పెద్దతండావాసులు గిరిజన బతుకమ్మ తల్లి వేషధారణలో ఉన్న విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారుచేయించారు. గిరిజన వేషధారణలో తల్లి నెత్తిన గోదుమ బుట్ట (తీజ్)ను ఎత్తుకోగా, పక్కన కూతురు చేత్తో తీజ్‌బుట్టను పట్టుకుని నడుస్తున్నట్టుగా ఉంది. తండావాసులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని గురువారం ప్రారంభించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా గిరిజన బతుకమ్మ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడంతో పలువురు వచ్చి ఆసక్తిగా తిలకిస్తున్నారు.

ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వేణుగోపాల్‌గౌడ్

వడ్డెపల్లి, ఆగస్టు 15 : సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా హనమకొండ పట్టణానికి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ నియమితులయ్యారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న వేణుగోపాల్‌గౌడ్ బహుజనుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారు. ఈ నెల 18న హైదరా బాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న సర్దార్ సర్వాయిపాపన్న జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వేణుగోపాల్‌గౌడ్‌కు అవకాశం లభించింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

మూడో విడత రుణమాఫీ విడుదల

వరంగల్ వ్యవసాయం, ఆగస్టు 15: రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత రుణమాఫీ చేసింది. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 44.462 మంది రైతులకు రూ.735.29కోట్ల రుణం మాఫీ అయింది. కాగా, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత విడతల వారిగా రుణ మాఫీ చేస్తూ వచ్చింది. ఇప్పటికే మొదటి విడుతలో రూ.లక్ష, రెండో విడతలో లక్షన్నర వరకు రుణమాఫీ చేసింది. గురువారం చివరగా మూడో విడతలో రూ.రెండు లక్షల వరకు రుణమాఫీని ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో రుణమాఫీ ఇలా..

జిల్లా	అకౌంట్లు	కుటుంబాలు	రూ.కోట్లలో
హనుమకొండ	9506	7451	రూ.122.40
వరంగల్	9378	6843	రూ.112.51
భూపాలపల్లి	7670	6258	రూ.103.75
జనగామ	11064	8759	రూ.145.33
మహబూబాబాద్	14253	11322	రూ.188.00
ములుగు	4833	3829	రూ.63.30

మహమూద్‌పట్నంలో ధరలు తగ్గడంతో పారబోసిన బెండకాయలను చూపుతున్న ఎల్లయ్య



రూ.2.25కు కిలో బెండకాయ..!

రవాణాచార్జీలు రావని చెల్కవద్దనే పారబోసిన రైతు

కేసముద్రం (మహబూబాబాద్ జిల్లా), ఆగస్టు 15: బెండకాయ సాగు చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కకపోవడంతో తన చెల్కవద్దనే పారబోసి న ఘటన గురువారం చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని మహమూద్‌పట్నంలో ఏశబోయిన ఎల్లయ్య ఎకరం విస్తీర్ణం లో బెండకాయ, మరో ఎకరంలో వంకాయ సాగు చేస్తున్నాడు. బెండకాయలు విక్రయించేందుకు హోల్‌సేల్ వ్యాపారికి ఫోన్‌చేయగా 22 కిలోల బస్తాను కిలో రూ.2.25ల చొప్పున రూ.50లకు అడిగాడు. దీంతో అసహనంతో రెండు క్వింటాళ్ల బెండకాయలను తనచెల్క వద్ద పారబోశాడు. అలాగే 22 కిలోల వంకాయలను రూ.220కి అడుగుతున్నారని వాపోయాడు. ఈ ధరలతో కూలీలు, రవాణా ఖర్చులు రావని చెల్కవద్దనే పారబోసినట్లు ఎల్లయ్య తెలిపాడు.

మెగాస్టార్ జన్మదిన సందర్భంగా
Biggest Block Buster "ఇంద్ర"
ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



GLOBAL CINEMAS RELEASE

మెగాస్టార్ చిరంజీవి గారి మెగా బ్లాక్ బస్టర్
ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల
Sri P.Jaya Babu Presents
ON THE OCCASION OF MEGA STAR BIRTHDAY



PRAMJYOTHI FILMS 9848028739

IN CINEMAS NOW



RAMAKRISHNA - 70 MM
JN Road, Abids.
PRASADS Necklace Road. | AMB Gachibowli. | AAA Ameerpet.
PVR: Inorbit Mall - Cyberabad | Sujana Forum Mall - Kukatpally | Icon Hitech - Madhapur | Next Galleria Mall - Panjagutta | Central Mall- Punjagutta | Irrum Manzil Mall | Moosaram Bagh | Priston Prime - Gachibowli | S2 Cinemas - Warangal | Antrium Mall - Gachibowli | Prism Mall | Venu Mall - Nizamabad
INOX: GVK One - Banjara Hills | MP Mall - Kachiguda | GSM Mall - Miyapur | Ashoka One Mall - Kukatpally Y Junction | Sattva Necklace - Kavadiguda | Orchid Mall - Gulbarga
cinépolis: Lulu Mall - Kukatpally | Mantra Mall - Attapur | CCPL- Malkajgiri | Sudha - Shah Alibanda | DSL Mall - Uppal.
ASIAN: Cineplanet Kompally | M Cube - Attapur | MOVIE MAX: AMR, ECIL Secunderabad.
MIRAJ CINEMAS: Bala Nagar | Shalini Shivani - Dilsukhnagar | BVK MULTIPLEX L.B. Nagar.
TIVOLI Secunderabad. | APRNA CINEMA Nallagandla | YAKUT MAHAL Yakutpura.
INDRA: SAPNA MULTIPLEX Manhalli Road -Bidar | METRO THEATRE Bahadurpura.
MUKTA A2 - SRINIVASA - Karim Nagar | and other cinemas.
IN TELUGU VERSION AT
PVR: Sujana Forum Mall - Kukatpally | Next Galleria Mall -Panjagutta | S2 Cinemas - Warangal.
INOX: Sattva Necklace - Kavadiguda | cinépolis: CCPL- Malkajgiri
MOVIETIME: Gold Spot Ameerpet | Cinemas Sky Mall - Sanath Nagar. | MIRAJ CINEMAS: Geetha - Chandanagar
GPR MULTIPLEX - Nizampet X Roads, Kukatpally.

వరాలనిచ్చే తల్లీ.. 'వరలక్ష్మి..'

● నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు
● ఇంటింటా, ఆలయాల్లో వ్రతాల ఆచరణ



వరంగల్ కల్చరల్, ఆగస్టు 15: శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతానికి మహిళలందరూ సిద్ధమయ్యారు. ఈ మేరకు నగరంలోని పలు ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు. శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మిని కొలుస్తారు. అమ్మవారి వ్రతాన్ని శ్రావణ మాసంలో వివాహమైన మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించుకుంటారు. హిందూ మహిళలు తమ సౌభగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన మార్గాన్ని ఉపదేశమించమని పార్వతి దేవి పరమ శివుడిని కోరగా వరలక్ష్మి వ్రతం గురించి పరమశివుడు వివరించగా ప్రతీ ఏడాది ముత్తైదువలం దరు ఈ వ్రతాన్ని ఆచరించుకోవాలని తెలిపాడని నానుడి. అష్టలక్ష్మి ఆరాధన ఎంతటి ఫలమిస్తుందో.. వరలక్ష్మి వ్రతం చేపట్టడం కూడా అంతే ఫలాన్నిస్తుందని ధార్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి.

ఆలయాల్లో సామూహికంగా వరలక్ష్మి వ్రతాలు

శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని పౌర్ణమి ముందుగా వచ్చే శుక్రవారం రోజున సామూహికంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించుకోవడానికి ఎంజీఎం సెంటర్‌లోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం సందర్భంగా నగరంలోని శ్రీభద్రకాళి ఆలయం, బట్టలబజార్‌లోని శ్రీవెంకటేశ్వర ఆలయం, వరంగల్ చౌరస్తాలోని గీతాభవన్, స్టేషన్‌రోడ్డులోని ఆకారపువారి గుడి, వాసవీమాత దేవాలయం, హంటర్‌రోడ్డులోని శ్రీసంతోషిమాత దేవాలయం, ములుగురోడ్‌లోని దత్తక్షేత్రంతో పాటు పలు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

పూజా సామగ్రితో సర్వం సిద్ధం

నూతన వస్త్రాలు ధరించి వ్రతానికి కావాల్సిన పూలు, పండ్లు, ప్రసాదాలు, తమలపాకులు, గాజులు, పోక కర్జూరపండ్లు, జాకెట్ ముక్కలు, కొబ్బరికాయలు, రక్షా తోరణాలు, కలశముతో ఏర్పాటు చేసుకొని మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించుకుంటారు. వ్రతం అనంతరం బంధు మిత్రులను ఇరుగు పొరుగు వారిని పసుపు కుంకుమ బొట్టు కోసం పిలిచి వాయినాలు ఇచ్చి ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పొందుతారు.

పూలు, పండ్లకు భలే గిరాకీ..

వరలక్ష్మి వ్రతం అనగానే మొదట గుర్తుకొచ్చేది పూలు, పండ్లు, కొబ్బరికాయలు. ప్రతీ ఒక్కరు వ్రతానికి కావల్సిన పూలు, పండ్లను కొనుగోలు చేస్తారు. ఇప్పటికే పూల ధరలు అధికంగా ఉండడం.. దీనికి తోడు వరలక్ష్మి వ్రతం కావడంతో చామంతి కిలో రూ.400, గులాబీ కిలో రూ.300, లిల్లీ పూలు కిలో రూ.300, మల్లెపూలు కిలో రూ.800 అధిక ధరలు పలుకుతున్నాయి. అరటిపండ్లు కూడా డజన్‌కు రూ.60 నుంచి రూ.80 వరకు పలుకుతున్నాయి. బత్తాయి, ఆపిల్, దానిమ్మపండ్లు సీజన్ ప్రారంభం కావడంతో సైజును పట్టి విరివిగా మార్కెట్లో అందరికి అందుబాటులో ఉన్నాయి. వరలక్ష్మి వ్రతాలు కావడంతో పెద్దసంఖ్యలో మహిళలు పూజా సామగ్రి కొనుగోలుతో మార్కెట్‌లోని ప్రాంతాలు కిటకిటలాడాయి.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు


ఘనపూర్ మార్కెట్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న సెక్రటరీ భాస్కర్


లింగాలఘనపురంలో వందనం చేస్తున్న తహసీల్దార్ వినయలత



జనగామలోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కరస్పాండెంట్ సి.ఉపేందర్‌రెడ్డి


పాలకుర్తి తహసీల్ కార్యాలయంలో గౌరవ వందనం చేస్తున్న తహసీల్దార్


దేవరుప్పుల బాలయేసు హైస్కూల్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజ్


నర్మెట పోలీస్‌స్టేషన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై నగేష్


తరిగొప్పుల తహసీల్ ఆఫీసులో జెండావిష్కరిస్తున్న నాగేశ్వరచారి


జనగామలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సెయింట్ పాల్స్ ప్రిన్సిపాల్ మరియ జోసెఫ్

జనగామ కల్చరల్, ఆగస్టు 15: జిల్లాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం పంద్రాగస్టును పురస్కరించుకొని కలెక్టరేట్‌లో వేడుకలను జరిపారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ధర్మకంచ మినీ స్టేడియంలో జరిగిన వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పతాకావిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా అభివృద్ధిపై ప్రసంగ పాఠం వినిపించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా క్రీడోత్సవాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. జడ్పీ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్ పతాకాన్ని ఆవిష్కరించారు. సీఈవో డి.సరిత తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పోకల జమున జాతీయ జెండాను ఆవిష్కరించారు. కౌన్సిలర్లు పగిడిపాటి సుధ, హరిశ్చంద్ర గుప్త, మారబోయిన పాండు పాల్గొన్నారు. ఎన్‌పీడీసీఎల్ కార్యాలయంలో ఎస్‌ఈ వేణుమాధవ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో చీఫ్ విప్ బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరు కాగా, జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పతాకావిష్కరణ గావించారు. బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విద్యాసాగర్‌రెడ్డి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనగామలో పట్టణాధ్యక్షుడు రామిని శివుడు జాతీయ జెండావిష్కరణ చేశారు.

- జిల్లా కేంద్రంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ సి.ఉపేందర్‌రెడ్డి పతాకావిష్కరణ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి, సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ మరియ జోసెఫ్ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ నిర్వహించి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రదానం జరిగింది.
- జనగామ రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నాయకులు వడ్లకొండ గ్రామ రైతులను సన్మానించారు. కార్యక్రమంలో శివరాజ్ యాదవ్, సిరికొండ భాస్కర్‌రెడ్డి, లద్దునూరి మహేశ్ యాదవ్, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.
- నర్మెట: మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు,

వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

విద్యా సంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సై నగేష్, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో అరవింద్, డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి, బీఆర్ఎస్, మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, నర్మెట మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడి పాల్గొన్నారు.

- తరిగొప్పుల: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ నాగేశ్వరచారి, ఎస్సై అయ్యల శ్వేత, ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి, జీపీల్లో ప్రత్యేకాధికారులు త్రివర్ణ పతాకం ఆవిష్కరించి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.
- చిలుపూర్: మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ సరస్వతి, సూపరింటెండెంట్ కృష్ణ, ఎస్సై నవీన్‌కుమార్, చిలుపూర్ గుట్ట శ్రీ బుగులు వెంకన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ మోహన్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు గడ్డమీది సురేశ్, గంటె ఉపేందర్ తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీటీ రామారావు, ఎమ్మార్ఐ కలువల శ్రీనివాస్, చిలుపూర్ గుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, బొమ్మిశెట్టి బాలరాజు, ఎమ్డీ.షకీల్, పొన్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.
- బచ్చన్నపేట: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఫణికిశోర్, ఎంపీడీవో ఆఫీస్ వద్ద స్పెషల్ ఆఫీసర్ వినోద్‌కుమార్, పీఎస్‌లో ఎస్ఐ సతీష్, పీఏసీఎస్‌లో చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, ప్రభుత్వాస్పత్రిలో శ్రీనివాస్, వెటర్నరీ ఆస్పత్రి వద్ద నాగప్రసాద్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో విద్యాకర్‌రెడ్డి, సీబీఐ, ఏపీజీవీబీ వద్ద బ్రాంచ్ మేనేజర్లు శివశంకర్, గురుప్రీత్‌సింగ్, సబ్‌స్టేషన్‌లో ఏఈ రాజ్‌కుమార్ త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో దాతలు నోట్‌బుక్స్, కుర్చీలు, దుస్తులు, బ్యాగులు పంపిణీ చేశారు.
- రఘునాథపల్లి: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఇన్‌చార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పురం యుగేందర్, సీఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ డి.నరేష్, ఏపీఎం సారయ్య కంచనపల్లి, నిడిగొండ పీఏసీఎస్ కార్యాలయాల్లో చైర్మన్లు చీమలపాటి రవీందర్, గంగిడి నర్సింహారెడ్డిలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వినీల, ఆర్ఐలు శరత్‌చంద్ర, శ్రీనివాస్, సర్వేయర్ మహేందర్, శ్రీకాంత్, అయిలమల్లయ్య, రమేష్, కోళ్ల రవిగౌడ్ పాల్గొన్నారు.
- స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సెక్రటరీ భాస్కర్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ భీమ్‌శర్మ, డివిజన్ కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు గట్టు ఉప్పలయ్య జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పులి శ్రీనివాస్‌గౌడ్, బంగ్లా శ్రీనివాస్, గట్టు రమేష్, ఇల్లెందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
- స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి పట్టణాల్లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద, యువజన, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఎగురవేశారు. ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ వద్ద ఆర్డీవో డీఎస్.వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మధుసూదన్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ పోచయ్య, పీహెచ్‌సీలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.


పట్టణంలోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో పతాకవందనం చేస్తున్న డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి

- పాలకుర్తి: మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సాయిప్రసన్నకుమార్, పాలకుర్తి గ్రామ పంచాయతీలో కార్యదర్శి కపిలవాయి వెంకటేశ్వరాచారి, ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యాధికారి సిద్దార్థ జాతీయ పతాకాలను ఎగురవేశారు.
- దేవరుప్పుల: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సృజన్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద డీఈవో రాము, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ హస్సేన్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బాలయేసు హైస్కూల్‌లో కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజ్, పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. బాలయేసు పాఠశాలలో ఎన్‌సీసీ మాస్టర్ కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మదన్‌మోహన్, మహేష్, పాషా, అనిత, ఖాజా, విజయలక్ష్మి, మాధవి, షబానా, అశ్విని, సరిత పాల్గొన్నారు.
- కొడకండ్ల: మండలంలోని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ చంద్రమోహన్, మండల ప్రజా పరిషత్‌లో ప్రత్యేకాధికారి చౌడేశ్వరి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో విజయ్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ రమేశ్, పీహెచ్‌సీలో వైద్యాధికారి హరికృష్ణ, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎస్టీవో రాములు జెండాలను ఎగురవేశారు. ఈజీఎస్ రాష్ట్రడైరెక్టర్ అందె యాకయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్ నసీర్, రమేశ్ పాల్గొన్నారు.
- జఫర్‌గడ్: 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. తహసీల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, ఏఎస్ఐ వెంకటనారాయణ, సొసైటీ చైర్మన్ కరుణాకర్‌రావు, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఈవో శిరీష, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్, సీహెచ్‌సీలో డాక్టర్ నరేందర్, గ్రామ పంచాయతీలో సూపరింటెండెంట్ గట్టు శ్రీనివాస్ జాతీయ జెండాలను ఎగురవేశారు.
- లింగాలఘనపురం: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడకలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వినయలత జెండావిష్కరించారు. స్వీట్లు పంపిణీ చేశారు.


కలెక్టరేట్‌లో పతాకావిష్కరణ చేస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా


జిల్లా కోర్టులో పతాకావిష్కరణ చేస్తున్న జడ్జి రవీంద్రశర్మ


స్టేషన్ ఘనపూర్ జీపీలో జెండా ఎగురవేస్తున్న ఆర్డీవో వెంకన్న


దేవరుప్పుల ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండావిష్కరిస్తున్న డీఈవో రాము


చిలుపూర్‌లో జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ సరస్వతి


బచ్చన్నపేట తహసీల్ కార్యాలయం వద్ద జెండావిష్కరణ చేస్తున్న దృశ్యం


జఫర్‌గఢ్‌లో జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ శంకరయ్య







రఘునాథపల్లిలో జెండావిష్కరిస్తున్న తహసీల్దార్, కొడకండ్లలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్, బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా, కాంగ్రెస్ కార్యాలయంలో జెండావిష్కరణలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, రైతులను సన్మానిస్తున్న బీజేపీ నేతలు

ప్రశంసా పత్రాల అందజేత

జనగామ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు విప్ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందించారు.


డీవీఆర్ శర్మ, ఆలయ పూజారి; డీఎస్ వెంకన్న, ఘన్‌పూర్ ఆర్డీవో; భీంశర్మ, ఏసీపీ, స్టేషన్‌ఘన్‌పూర్; ఎ.నర్సయ్య, వర్ధన్నపేట; నర్సింహారెడ్డి, ట్రెజరీ అధికారి; వేణుమాధవ్, ఎస్ఈ విద్యుత్ శాఖ; వినోద్‌కుమార్ డీఏవో; మనోహర్, పశు సంవర్ధక శాఖ అధికారి; విప్ అయిలయ్య చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఆర్డీవో కొమురయ్య


ప్రసాద్, డీఎం, సివిల్ సప్లై; రోజారాణి, జిల్లా పౌరసరఫరాల శాఖ; ఎ.శిష్టయ్య, కలెక్టరేట్ సూపరింటెండెంట్; ఏకే మన్సూర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్; వెంకన్న, జనగామ తహసీల్దార్; యుగంధర్, రఘునాథపల్లి తహసీల్దార్; అభిషేక్ కలెక్టర్ సీసీ; శంకర్ డీటీ, నర్మెట; భరత్, జనగామ ఎస్సై; బాలు మహేంద్ర, కలెక్టరేట్ హెచ్‌హెచ్‌పీ; లచ్చు నాయక్, డీటీ, జనగామ ఆర్డీవో కార్యాలయం; హరిప్రసాద్, డీటీ, జఫర్‌గడ్; రాజనర్సయ్య, సీనియర్ అసిస్టెంట్, ఆర్డీవో కార్యాలయం

కేఎంసీకి పార్థీవదేహం అప్పగింత

పాలకుర్తి, ఆగస్టు 15: మండలంలోని నారబోయినగూడెం గ్రామానికి చెందిన దోపతి సరోజన(55) అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందడంతో పార్థీవదేహాన్ని జనగామలోని మెడికల్ కళాశాలకు అందజేసి సేవా దృక్పథం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే...సరోజన కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. వ్యాధి తీవ్రమై బుధవారం స్వగ్రామంలో మృతిచెందింది. భార్య మృతి చెందడంతో కలత చెందిన భర్త రాంరెడ్డి ఆమె భౌతికకాయం ఏదో విధంగా ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో మెడికల్ కళాశాలకు అప్పగించాలని నిర్ణయించుకున్నాడు. గురువారం మధ్యాహ్నం సరోజన భౌతికకాయాన్ని మెడికల్ కళాశాల అనాటమీ విభాగానికి అప్పగించగా, కుటుంబ సభ్యులకు మెడికల్ కళాశాల ప్రశంసా పత్రాన్ని అందచేశారు. సమాజ హితం కోరి సరోజన భౌతిక కాయాన్ని దానం చేసిన భర్త రాంరెడ్డిని మెడికల్ కళాశాల ప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడిద రజిత, సమ్మన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

లింగంపల్లిలో జోగిని శ్యామల

ఎల్లమ్మ ఆలయం, ఇంటి నిర్మాణానికి భూమిపూజ

చిలుపూర్, ఆగస్టు 15: సికింద్రాబాద్ మహంకాళి బోనాల ఫేమ్, తెలంగాణ శివశక్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జోగిని శ్యామల మండలంలోని లింగంపల్లిలో సొంతింటి నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. గురువారం గ్రామానికి చేరుకున్న శ్యామల సమీప బంధువులతో పాటు తాజా మాజీ సర్పంచ్ ఏదునూరి రవిందర్, సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీ మాజీ చైర్మన్ మోతె శ్రీనివాస్ సమక్షంలో సొంత స్థలంలో ఎల్లమ్మ ఆలయంతో పాటు ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసింది. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ తన తల్లిదండ్రులు కొలిపాక లింగయ్య- మణెమ్మల సమక్షంలో 2వ తరగతి వరకు తాను లింగంపల్లిలోనే చదివానన్నారు. తన చిన్నతనంలోనే కుటుంబంతో సహా జీవనోపాధి నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లడం జరిగిందన్నారు. పుట్టి పెరిగిన ఊరిపై మమకారంతోనే స్వగ్రామంలో ఇంటితో పాటు ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. కార్యక్రమంలో జంగిటి ప్రభాకర్, మట్ట రమేష్, కొయ్యడ సత్తయ్య, తేలు సారంగపాణి, కొలిపాక రవిందర్, అపూర్వ, మోతె ఉప్పలయ్య కొలిపాక శివ తదితరులు పాల్గొన్నారు.


ఎల్లమ్మ ఆలయంతో పాటు ఇంటి నిర్మాణానికి భూమిపూజ దృశ్యం

పాము కాటుతో రైతు మృతి

నర్మెట, ఆగస్టు 15:మండలంలోని గండిరామవరంలో పాము కాటుతో ఓ రైతు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన ప్రకారం... గండిరామవరం గ్రామానికి చెందిన అక్కల పోశయ్య(54)అనే రైతు తనకున్న గేదెను గురువారం సాయంత్రం ఇంటికి కొట్టుకురావడానికి బావి దగ్గరకు వెళ్లాడు. బావి వద్ద పనిలో నిమగ్నమైన పోశయ్యను పాము కరిచింది. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడం, గ్రామానికి వ్యవసాయ బావి దూరంగా ఉండడంతో కొద్దిదూరం నడుచుకుంటూ వచ్చి కుప్పకూలి అక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమారుడు, కూతూరు ఉన్నారు. పోశయ్య మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిలుపూర్, ఆగస్టు 15: మండలంలోని లింగంపల్లి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసునమోదు చేసినట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ గురువారం తెలిపారు. తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన మ్యాడల రాజయ్య తన ట్రాక్టర్ ద్వారా లింగంపల్లి వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు దాడులు చేశామన్నారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్‌పై కేసు నమోదుచేసి తహసీల్దార్‌కు నివేదించామని చెప్పారు.

కత్తితో దాడి.. ఇద్దరికి గాయాలు

నర్మెట, ఆగస్టు 15: జెండావిష్కరణ గురించి ఇద్దరి మధ్య జరిగిన గొడవ కత్తితో దాడి చేసే వరకు వెళ్లింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి కత్తితో దాడి చేయగా ఒకరికి స్వల్పంగా, మరొకరికి బలమైన గాయమైన సంఘటన మండలంలోని వెల్దండ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై నగేష్ తెలిపిన ప్రకారం... మండలంలోని వెల్దండ గ్రామ ఎస్సీ కాలనీలో జెండా ఆవిష్కరించేందుకు కొంతమంది కలిసి బుధవారం చందాలు వసూలు చేశారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కంతి స్వామి, గోల్కొండ శ్రీనివాస్‌లకు గొడవ జరిగింది. గురువారం జెండావిష్కరణ అనంతరం గ్రామ పెద్దమనుషులు స్వామి, శ్రీనివాస్‌ను పిలిచి అడిగారు. శ్రీనివాస్ పెద్దల మాట వినకుండా స్వామిని తిట్టుకుంటూ వెళ్లిపోతున్నాడు. ఈ క్రమంలో స్వామి, అతని తమ్ముడు రవి కలిసి ఎందుకు తిడుతున్నావని శ్రీనివాస్‌ను అడగగా కత్తితో వారిపై దాడి చేశాడు. రవికి స్వల్ప గాయం కాగా, స్వామికి బలమైన గాయమైంది. హైదరాబాద్‌లోని నీలిమా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నగేష్ తెలిపారు.

అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి


జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 15: స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నప్పటికి అట్టడుగు వర్గాలకు నేటికి రాజ్యాంగ ఫలాలు అందడం లేదని, రాజ్యాంగ ఫలాలు అందినప్పుడే దేశంలో పూర్తి స్థాయిలో పేదరికం పోతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో నేటికి అనేక చోట్ల ఆర్థిక అసమానతలతో ఉన్న పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందడం లేదన్నారు. ప్రతీ వ్యక్తికి వైద్యం, విద్య అందుబాటులోకి వచ్చినప్పుడు దేశంలో పేదరికం తగ్గుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతులను రాజులను చేయాలనే దృఢ సంకల్పంతో రూ.31,500 కోట్ల రుణాలను మాఫీ చేసిందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగరబోయిన శ్రీరాములు, పార్టీ మండలాధ్యక్షుడు జూలకుంట్ల శిరీష్‌రెడ్డి, బెలిదె వెంకన్న, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, మామిడాల లింగారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, పోగుల సారంగపాణి, బూర్ల శంకర్, కనకం రమేష్, కొలిపాక సతీష్, సింగపురం వెంకటయ్య, అంబటి కిషన్‌రాజ్, రమేష్ నాయక్, పెసరు సారయ్య, గట్టు శివ, పొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపునకు పాల్పడితే తిరుగబడుతారు

మాజీ ఎమ్మెల్యే రాజయ్య


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 15: 20 ఏళ్లలో నియోజకవర్గంలో కక్ష సాధింపులు, అక్రమ అరెస్టులు లేవని, మరలా అలాంటి సంఘటనలు జరిగితే ప్రజలు తిరుగబడుతారని మాజీ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద 78వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ శ్రమతో గెలిచిన కడియం బీఆర్ఎస్ శ్రేణులను మరువకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వ కాలంలో 1994-2004 మధ్య ఉన్నటువంటి అక్రమ అరెస్టులు, నిర్బంధాలు కడియం మరోసారి మొదలు పెట్టారని, దానికి నిదర్శనం మనోజ్‌రెడ్డిపై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేయించడమేనని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, పార్టీ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, ఆకుల కుమార్, మహేందర్‌రెడ్డి, చందర్‌రెడ్డి, కనకం గణేష్, మారపల్లి ప్రసాద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



JOBS / WANTED
★ ప్రముఖ సంస్థ యందు పని చేయుటకు అనుభవజ్ఞులైన Marketing Executies & Electricians అర్జెంటుగా కావలెను సంప్రదించండి 9392290593
AJW-5725

WANTED TEACHERS
★ To Teach 2nd to 5th All Subjects, 8th to 10th Physical Science & IIT, Fluence in English, Contact, New Koutilyas SA High School, Kareemabad, Wgl. Cell : 9393949848
AJW-188182

సెక్యూరిటీ గార్డ్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. 8గం॥, 12గం॥ల డ్యూటీలు కలవు. జీతం : 10000-16000. సం.ప్ర॥ 9000463426
AJW-199072

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.
AJW-199080

మా చిత్రంలో నటించే అవకాశం
★ శ్రీ వెంకట లక్ష్మీనరసింహ ప్రొడక్షన్స్‌లో ... సెప్టెంబర్ 19న ... షూటింగ్ ప్రారంభం ... No.7981403355కు పంపండి. ... Hyd.
AJH-002572

అంజనీ వాటర్ ప్రూఫింగ్
★ రూఫ్, స్లాబ్, టెర్రస్, సైడ్ గోడ, బాత్రూమ్, వాటర్ ట్యాంక్ లీకేజీలను అత్యాధునిక కెమికల్స్ టెక్నాలజీ ద్వారా అనుభవంగల టెక్నీషియన్స్‌తో 10 సం.ల గ్యారంటీతో అరికట్టబడును. సెల్: 8688052198
AJH-491

PLOTS FOR SALE
★ DTCP & RERA అప్రూవ్డ్ లే-అవుట్ ప్లాట్లు ములుగు జిల్లా కేంద్రానికి దగ్గరలో జంగాలపల్లి నందు, వరంగల్-ఏటూరునాగారం NH-163, 200 Ft.రోడ్డుకు ఆనుకొని వెంచర్ నందు ప్లాట్లు అమ్మబడును. సం.ప్ర॥ 7416975767
AJW-2316

EMI పద్ధతిలో PLOTS అడ్వాన్స్ రిజిస్ట్రేషన్
★ EMI పద్ధతిలో 1,50,000/-లకే 121 చ॥గ॥ల ఫామ్ ల్యాండ్ అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ చేయబడును. సం.ప్ర॥ 9704128229, 9154047144
AJW-199074

NEW HOUSE & PLOT FOR SALE
★ కొత్త ఇండిపెండెంట్ 2 BHK ఇల్లు సిద్ధంగా ఉంది. మరియు లక్ష్మీ మెగా టౌన్ షిప్, దేశాయిపేట్ వరంగల్‌లో N/F ఓపెన్ ప్లాట్ అమ్మకానికి కలదు. సం.ప్ర॥ 9949529988
AJW-7612

HOUSE FOR SALE
★ WGL, కొత్తవాడ, లక్ష్మీ గార్డెన్స్ దగ్గర 182 గ.ల. E/F ఇల్లు G.F.1BHK+2BHK, 1st ఫ్లోర్ 2BH+2BHK, 2nd Floor, 1BHK పార్కింగ్ G.F. కార్ @3 Bikes, 1 బోర్, WMC వాటర్. సం.ప్ర॥ 9490421153, 9652979107
AJW-12124

HOUSE FOR SALE
★ HNK, యాదవ్ నగర్ నుండి రెడ్డిపురం రోడ్‌లో విజయలక్ష్మి కాలనీ, రోడ్ నెం.2లో 30 ఫీట్ల రోడ్ G+1 పర్మిషన్ గల 133 ఇల్లు 30x40 East / North అమ్మబడును. సం.ప్ర॥9700101918
AJW-5730

HOUSE FOR SALE
★ రాంపూర్ ORR నుండి పెండ్యాల (NH 163) వెళ్ళే 60ft రోడ్డుకి Kuda Layout Plots కేవలం Rs. 7500/- Sq.Yards. 1 Year EMI Facility. Cont : 9553182182
AJW-199076

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన ... ఆంధ్రజ్యోతి సంస్థ ... బాధ్యత వహించదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు ... మేనేజర్ - ఏడీవీటీ

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే
అదనపు లైనుకు రూ. 45/-
గమనిక: మీరు ఇచ్చే ప్రతి ప్రకటనకు 5% GST అదనంగా చెల్లించవలెను.